


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 122 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 19 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

## ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు

### లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

### సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు



**ఖమ్మం,జూలై18 (సమయజ్యోతి):** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. మిగతా 2లో

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం



- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా
- రాయలసీమ లిఫ్ట్ చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్,జులై 18(సమయజ్యోతి):** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు.

మిగతా 2 లో

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

### సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది ఫోన్ ట్యాపింగ్‌తో

### జల్సాలు చేసిన కెసిఆర్ విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి



**జనగామ,జులై 18 (సమయజ్యోతి):** జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. మిగతా 2లో

## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

**నాగార్జునసాగర్,జులై18(సమయజ్యోతి):** రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.



## ఛత్తీస్‌ఘఢ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

### ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయ్‌పూర్,జులై18(సమయజ్యోతి):** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడించారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

### రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,జూలై18(సమయజ్యోతి):** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది.ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది.

## కర్నాటక సిఎం సిద్ధరామయ్య కీలక నిర్ణయం

### అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్



**బెంగళూరు,జులై18(సమయజ్యోతి):** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజకవర్గంలో తము కోరుకున్న విధంగా పనులు చేసుకోవచ్చని భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ-వల ఎమ్మెల్యేలు మొరపెట్టు-కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటు-పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ- సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ- సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.

# ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసి.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్ల÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

మొదటి పేజీ తరువాయి

పాలమూరు ప్రాజెక్టులను
పూర్తిచేసి చూపిస్తా
రాయలసీమ లిఫ్ట్ చంద్రబాబు
రద్దు చేసుకోవాల్సిందే
పాలమూరును పచ్చగా
చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
మహిళలను కోటీశ్వరులను
చేసే పనిలో ఉన్నాం
ఎస్సీ వర్గీకరణను అమలు
చేసి చూపాం
కొల్లాపూర్ పర్యటనలో
సిఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్లాపూర్,జులై 18 (సమయజ్యోతి):** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను



చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...

## గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యంఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు

గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో
సీఎం చంద్రబాబు సూచనలు

**అమరావతి,జూలై18 (సమయజ్యోతి):** గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు- చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్ సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

# ఉమ్మడి ఎపికన్నా..

## కెసిఆర్ హయాంలోనే దోపిడీ



పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే
పాలమూరు వెనకబాటు
శ్రీశైలం నిర్వాసితులను
పట్టించుకోకుండా నిర్లక్ష్యం
కాళేశ్వరం మూడేళ్లకే
కూలడం నిర్లక్ష్యం కాదా
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్
రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు
చేసిన సిఎం రేవంత్

**కొల్లాపూర్,జులై 18(సమయజ్యోతి):** తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

**టెండర్ NO-14/2025-26/SR.DEE /TR/HYB, తేదీ 16.07.2025** PUB/0859

Sr.dee/tr/hyb అనేది భారత అధ్యక్షుడు మరియు తరపున నటించడం టెండర్ నెం . 14/2025-26/sr.dee/tr/hyb, తేదీ: 16.07.2025 ముగింపు తేదీ -07.08.2025, 15:00hrs. బిడ్డర్లు వారి అసలు/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అందుకున్న అందుకున్న ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

S.No .: 01 పని యొక్క వివరణ: టెండర్ నం. 14-2025-26 SR DEE TR HYB: హైదరాబాద్ డివిజన్- టిమ్మాపూర్ (TMX), మనోహరాబాద్ (MOB) మరియు పాండురాంగస్వామి రోడ్ (PASR) ట్రాక్షన్ ఉప-స్టేషన్ (TSS) వద్ద TSS యొక్క TSS ఆపరేటర్ల (పర్యవేక్షణ & డేటా రికార్డింగ్) అవుట్సోర్సింగ్ 02 సంవత్సరాల కాలానికి. సుమారు. ఖర్చు: 64,00,143.36 EMD: 1,28,000.00 పూర్తి కాలం: 24 నెలల ముగింపు తేదీ: 07.08.2025

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in. టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే చోట బోర్డు స్థానాన్ని నోటీసు చేయండి: Sr.dee/tr/hyb, హైదరాబాద్ భవన్, SECUNDABAD-500025 కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ట్రాక్షన్), హైదరాబాద్

**టెండర్ NO-15/2025-26/SR.DEE /TR/HYB, తేదీ 16.07.2025** PUB/0860

Sr.dee/tr/hyb అనేది భారత అధ్యక్షుడు మరియు తరపున నటించడం టెండర్ నెం . 15/2025-26/sr.dee/tr/hyb, తేదీ: 16.07.2025 ముగింపు తేదీ -07.08.2025, 15:00hrs. బిడ్డర్లు వారి అసలు/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అందుకున్న అందుకున్న ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

S.No.: 01 పని యొక్క వివరణ: టెండర్ నం. 15-2025-26 SR DEE TRE HYBHYDERABAD డివిజన్: 02 సంవత్సరాల కాలానికి జాంకాంపెట్ (జెకెఎం), మనోపాడ్ (MOA) మరియు మక్తాల్ (MKTL) ట్రాక్షన్ ఉప-స్టేషన్ (TSS) వద్ద TSS ఆపరేటర్ల (పర్యవేక్షణ మరియు డేటా రికార్డింగ్) అవుట్సోర్సింగ్. సుమారు. ఖర్చు: 640,143.36 EMD: 1,28,000.00 పూర్తి కాలం: 24 నెలల ముగింపు తేదీ: 07.08.2025

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in. టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే చోట బోర్డు స్థానాన్ని నోటీసు చేయండి: Sr.dee/tr/hyb, హైదరాబాద్ భవన్, SECUNDABAD-500025 కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ట్రాక్షన్), హైదరాబాద్

**టెండర్ NO-NED/E-06 & 07/2025-26 , తేదీ 17.07.2025** PUB/0860

కింది ఇ-టెండర్ల కోసం ఆఫర్లు ఆహ్వానించబడ్డాయి www.ireps.gov.in

S.No .: 01 టెండర్ నం.: NED/E-06/ 2025-26 పని పేరు: ఆటోమేషన్, వెబ్ ఆధారిత పర్యవేక్షణ (IoT) మరియు నాండెడ్ డివిజన్‌లో లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల నియంత్రణలు. సుమారు ఖర్చు (R): 39, 17,547/- బిడ్ భద్రత: 78,400/- ఆఫర్ యొక్క చెల్లుబాటు: 60 రోజుల పూర్తి కాలం: 12 నెలలు www.ireps.gov.in వద్ద లభిస్తాయి, నాండెడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ తేదీ మరియు ముగింపు సమయం: 15.00 గంటలు 08.08.2025

S.No .: 02 టెండర్ నం.: NED/E-07/ 2025-26 పని పేరు: నాండెడ్ డివిజన్‌పై మీడియం మరియు ప్రధాన స్టేషన్లలో ప్లాట్‌ఫారమ్‌లపై ఛార్జింగ్ సౌకర్యాలను అందించడం. సుమారు ఖర్చు: 1,16,18,-866/- బిడ్ భద్రత: 2,08, 100/- ఆఫర్ యొక్క చెల్లుబాటు: 60 రోజుల పూర్తి కాలం : 12 నెలలు అందుబాటులో ఉన్నాయి. www.ireps.gov.in, నాండెడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ తేదీ మరియు ముగింపు సమయం: 08.08.2025 యొక్క 15.00 గంటలు

టెండర్ పత్రం కోసం, అర్హత ప్రమాణాలు, ప్రత్యేక షరతులు మొదలైన వివరాలు. పైన పేర్కొన్న విధంగా మా వెబ్‌సైట్‌కు వెళ్లండి. ఆఫర్ సమర్పించడానికి ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా కొరిగాజెండం ప్రచురించబడిందో లేదో తనిఖీ చేయాలని సలహా ఇస్తారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలెక్.), నాండెడ్
A1057

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పి ఆర్ టీ యు సంఘంతోనే సాధ్యం

## జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి డిమాండ్

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పెండింగ్లో ఉన్నటువంటి జడ్పీ జిపిఎఫ్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు, టి ఎస్ జి ఎల్ ఐ బిల్లులు, మెడికల్ బిల్లులు మరియు ఇతర పదవి విరమణ పొందిన వారి బిల్లులు అన్ని తక్షణమే విడుదల చేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు..మహముత్తారం మండలంలో ములుగు పల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాల మోడల్ స్కూల్ దొబ్బలపాడు స్తంభం పల్లి (పి పి )గిరిజన ఆశ్రమ పాఠశాల బోర్లగూడెం నిమ్మగూడెం యామన్ పల్లి కే జి బి వి మహా ముత్తారం మీనాజీ పేట ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేశారు మహాముత్తారం మండల అధ్యక్షుడు భుక్య రవి నాయక్ అధ్యక్షతన జరగగాకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాఅధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ హాజరై సంఘ నిర్మాణం కొరకు ,రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పిఆర్టియు సంఘంలో సభ్యత్వం స్వీకరించాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ వెంటనే క్యాష్ లెస్ హెల్త్ కార్డులను వచ్చేలా మన సంఘం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి తెలిపారు.. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే సిపిఎస్ రద్దు అయ్యేలా ముఖ్యమంత్రి గారిని కలిసి సిపిఎస్ రద్దుచేసి వారికి పాత పెన్షన్ వర్తింపజేసేలా రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని, అదేవిధంగా మిగిలిన సిపిఎస్ ఉపాధ్యాయులందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా అందరికీ %జూూ% విధానాన్ని రద్దుచేస్తూ ,పాత పెన్షన్ విధానాన్ని అమలయ్యే లా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు చేస్తున్నారని తెలియజేశారు.. అంతే కాకుండా బదిలీలతో కూడిన పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలని, తద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ పోస్టులను లను భర్తీ చేయాలని కోరారు.ఉద్యోగులకు హక్కుగా 6 నెలలకు ఒకసారి రావాల్సిన డి ఏ లు 5 పెండింగ్ లో ఉండడాన్ని తప్పు పడుతూ, పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి పిఆర్సి ని , మంచి ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించి వెంటనే అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, కుసుమ కృష్ణ మోహన్,జిల్లా బాధ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద,పోతుల రమేష్ హనుమంత్ , మండల బాధ్యులు కొంకల గీతారెడ్డి నాగరాజు,సుధాకర్ రెడ్డి, హనుమంతు భాస్కర్ అయోధ్య కట్ట సతీష్ రెడ్డి రవీంద్ర నాథ్ లతోపాటు వివిధ మండల ,జిల్లా ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...



# టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణని సన్మానించిన టి పి సి సి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్

**సమయజ్యోతి న్యూస్ జూలై 18 బజార్ హత్నూర్**

ఇటీవలే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉప అధ్యక్షురాలుగా ఆత్రం సుగుణ ను నియమించిన సందర్భంగా టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ భత్తుల వారి నివాసంలో ఆత్రం సుగుణ ను కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ నాయకులకు పార్టీ ఉన్నత పదవులను ఇస్తుంది అనడానికి సుగుణక్క ఉదాహరణ అని రానున్న రోజుల్లో సుగుణ ఉన్నత పదవులు చేపట్టాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొడ్డు నవీన్, భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# వేములవాడ ఆలయ రహదారి విస్తరణ పనులు.. కలెక్టర్ పరిశీలన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వేములవాడ పట్టణంలోని రహదారి విస్తరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఉదయం పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ రహదారి విస్తరణలో భాగంగా గుడి సమీపంలోని రోడ్డు వెంట ఉన్న పలు నిర్మాణాలను అధికారులు శుక్రవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చివేత పనులు చేపడుతున్నారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తితో మహిళలకు ఆర్థిక ప్రగతి: డీఆర్డీఓ శేషాద్రి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని డీఆర్డీఓ శేషాద్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించగా, సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలోని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు, జిల్లా సమాఖ్య, ఆయా మండలాల సమాఖ్య బాధ్యులు, వీ ఓ లు హాజరయ్యారు.

ముందుగా వివిధ మహిళా సంఘాల వీఓల విజయాలను, తమ సంఘం ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడారు. మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండి గిర్నీ, మూడు సీ హెచ్ సీ లు, స్కూల్ యూనిఫామ్ ఇతర స్వయం ఉపాధి పథకాలకు ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి.. ధాన్యం సేకరించగా రూ. 1 కోటి 6 లక్షలు కమిషన్ వచ్చిందని తెలిపారు. 46037 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు కుట్టిస్తే రూ. 48 లక్షల ఛార్జీలు చెల్లించామని వెల్లడించారు. నియోజకవర్గం లోని 4250 సంఘాలు రుణాలు సకాలంలో చెల్లించడంతో రూ. 5 కోట్ల 90 లక్షల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించిందని వెల్లడించారు. రుణాలు చెల్లించడంలో జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలతో జాతీయ పతకానికి ఎంపిక అయిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ఉచిత బస్సు, విద్యుత్, సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నదని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాము ఉపాధి పొందుతూ మిగతా వారికి పని కల్పించే స్థాయికి ఎదుగుతున్నారని వివరించారు.



**రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రత్యేక ప్రణాళికతో...**

రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలకు దాదాపు 23 ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, పలు పెట్రోల్ బంక్ లు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని పలు మండలాల్లో త్వరలో సోలార్ ప్లాంట్లు ప్రారంభించనున్నట్లు వివరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు, వ్యాపారాల నిర్వహణ, స్కూల్ యూనిఫాంలు తదితర రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళా సంఘాల సభ్యులను సన్మానించి, వారి సేవలను కొనియాడారు. పలు సంఘాలకు రుణాలు, లోన్, ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, సబేరా బేగం, కొమిరిశెట్టి విజయ, రాణి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, అడిషనల్ డీఆర్డీఓ సీ హెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఏసిపి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి కోరారు. బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో లయన్స్ భవనం వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఏసీపి పాల్గొని మొక్కలు నాటారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, జోనల్ చైర్మన్ చాకు లింగం, బాల్కొండ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి, సీనియర్ సభ్యులు పెండెం జీవన్, డాక్టర్ కనకయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళలు వ్యాపారంలోనూ రాణించాలి


## ఇందిరా మహిళ శక్తి కింద ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అయిన, జిల్లాలోని ముస్తాబాద్ మండలం ఆవునూరు గాయత్రి గ్రామైక్య సంఘం, ఎల్లారెడ్డిపేటలో చైతన్య గ్రామైక్య సంఘం, కోరుట్లపేటలో భాగ్య శ్రీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఏర్పాటు చేసి శుక్రవారం వాటిని ప్రారంభించి సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు. త్వరలో రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.

జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ముందుగా 3 ప్రారంభించామని, ఎరువులు, పురుగు మందుల దుకాణాల ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు ఉత్తమ సేవలు అందించాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్లు తలారి రాణి నరసింహులు, స్థానిక నాయకులు ఎల్లా బాల్ రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు, ఐకెపి ఎపిఎం దేవరాజు పాల్గొన్నారు.



# భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

## విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,జులై 18(సమయజ్యోతి):**

భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటుంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# అవినీతి కథలు !

కాళేశ్వరంపై కట్టుకథలు... ఫోన్ ట్యాపింగ్‌పై పిట్ట కథలు... కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్ధతిలో బిఆర్‌ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి... రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు.. మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే... విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్‌ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈఛడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించవచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్‌ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్‌ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ధి చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది.

# జిమ్ లో డ్రగ్స్,స్టెరాయిడ్స్ స్వాధీనం,యజమాని అరెస్ట్.

## - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**




జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారి ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు.శుక్రవారం ఆదిలాబాద్ పట్టణం లోని నడిబొడ్డున వినాయక చౌక్ ప్రాంతం నందు లయన్ ఫిట్నెస్ జిమ్ నిర్వాహకుడు మరియు నిందితుడు అయిన షేక్ ఆదిల్ చట్ట వ్యతిరేకంగా డ్రగ్సును తీసుకుంటూ మరియు స్టెరాయిడ్స్ ను జిమ్ కు వచ్చే వారికి అందజేస్తున్నాడనే అభియోగం తో నిన్న 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.గురువారం జిమ్ పై విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా సంఘటన స్థలంలో 20 ఎంఎల్ ఏఎంపి ఇంజక్షన్ బాటిల్,మూడు ఇంజక్షన్లు,36 స్టెరాయిడ్స్ టాబ్లెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.సర్జరీకి వాడే డ్రగ్ 3 ఇంజెక్షన్లు లభ్యం,స్టెరాయిడ్ టాబ్లెట్లను జిమ్ కు వచ్చే వారికి అందజేసి వారి అనారోగ్యాల బారిన పడే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు అతనిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 334/25 అండర్ సెక్షన్ 125 బిఎన్ఎస్ 27 (బి)(%ఱఱ%) డీసీఏ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.చట్ట వ్యతిరేకంగా వ్యాపారస్తులు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎడల వారి ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని,ఈ సంఘటన నందు ఆర్డీఓ గారికి జిమ్ సీజ్ చేయడం కోసం సిఫార్సు చేయగా ఆర్డీవో అనుమతితో శుక్రవారం రోజు రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారుల సమక్షంలో లయన్ ఫిట్నెస్ జిమ్మును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిమ్ నిర్వాహకులు ఇచ్చే ఎలాంటి టాబ్లెట్లను ఇంజక్షన్లను వాడకుండా పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. వ్యాపారాలలో అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,మున్సిపల్ అధికారులు,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

## ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా మెరుగైన శిక్షణ అందించాలని హితవు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్,**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో సమావేశమై, ఒక్కో విభాగం వారీగా నమోదైన ఫలితాలను, అధ్యాపకుల ఖాళీలు, అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం తరగతి గదులు, వర్క్ షాప్ లను సందర్శించి, పనితీరును పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యి, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెకానికల్, సివిల్స్ తదితర వర్క్ షాప్ లలో యంత్ర పరికరాల పనితీరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా విద్యార్థులకు నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని హితవు పలికారు. సాంకేతిక విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వివిధ డిప్లొమా కోర్సులలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తే, విద్యార్థిని, విద్యార్థులు చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొంది, సాంకేతిక నైపుణ్యాన్ని ఏర్పర్చుకుంటే, యువత స్వయం ఉపాధి పొందేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా బోధనా సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరుస్తూ, అవసరమైన బోధనా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే, వాటిని సవరించుకుని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో కేవలం ఉత్తీర్ణత సాధిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, ప్రతిభను కొలమానంగా గుర్తిస్తూ ఆయా సంస్థలు ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షలలో సైతం నెగ్గుకురావాలంటే అత్యుత్తమ ప్రతిభను చాటాల్సిన ఆవశ్యకత నెలకొని ఉందన్నారు. డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వెంటనే ఆయా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించేలా విద్యార్థిని, విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. డిప్లొమా అనంతరం పై చదువులు చదివే వారికి మంచి ప్లేస్ మెంట్ లతో కూడిన ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలలో ప్రవేశాలు దక్కేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని హితవు పలికారు. ఇకనుండి తాను క్రమం తప్పకుండా ప్రతి మూడు మాసాలకు ఒకసారి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణ, ఫలితాల సాధనపై సమీక్ష జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధనా సిబ్బంది ఉన్నారు.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 18.**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 18.**

బాసర పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి బాసర ఐఐఐటీ వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు.అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు.



# ఇందిరమ్మ లబ్ధిదారు..

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు మహమ్మద్ షబానా బేగం, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు. ఆమెకు ఇంటి బేస్మెంట్ పనుల తర్వాత బ్యాంక్ ఖాతాలో ఒక లక్ష రూపాయలు జమ కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె, సీఎం చిత్రపటానికి పాలాభిషేకంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చొరవ తీసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



# ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ని నివారించవచ్చు: సిపి సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ ను నివారించవచ్చని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందు క్యాన్సర్ హాస్పటల్ ఆవరణంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని సందర్శించి, మాట్లాడారు. అమెరికాలో వైద్య విద్య చదువుకున్న 12 మంది విద్యార్థులను అభినందించారు. ఇందుర్ క్యాన్సర్ హాస్పటల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 250 మందికి ఎక్స్రే, ఈసీజీ, బ్లడ్ షుగర్, క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ చేయడం అభినందనీయం అన్నారు. ఎవరైనా ముందుగా గుర్తిస్తేనే ఏ వ్యాధినైనా నివారించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ నడవడికను అలవాటు చేసుకోవాలని సూచించారు. వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు. ప్రతి మనిషి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని తెలిపారు. ఆ సహాయం వల్ల ఇతర కుటుంబాలకు ఎంతో ప్రయోజనం పొందుతుందని అన్నారు. అలాగే గ్రేస్ ఫౌండేషన్ ద్వారా పోలీసులందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వాల సలహాదారులు శ్రీరామ్ అయ్యర్, జంపన్న వర్మ, శ్రీధర్ శేషాద్రి, రవీంద్రనాథ్ సూరి, వైద్యులు చిన్నబాబు, ప్రతిమరాజ్, జీవన్ రావు పాల్గొన్నారు.




# పాఠశాలకు ఇచ్చిన షోకాజ్ నోటీసు ఉపసంహరించుకోవాలి : ఎంఈఓకు తల్లిదండ్రుల వినతి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

సోమవారం రోజు రాత్రి సుమారు 11 గంటలకు శాంభవి సిమెంటు షాప్ లో షార్ట్ సర్క్యూట్ ద్వారా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ నేపథ్యంలో పలు పత్రికలు అగ్ని ప్రమాదానికి సంబంధించి వాస్తవాలు ప్రచురించాయి. కానీ ఒక పత్రికలో ప్రమాదాన్ని వక్రీకరిస్తూ స్కూల్ పిల్లలకు త్రుటిలో తప్పిన ప్రమాదం అనే శీర్షికను ప్రచురించారు. ఈ వార్తకు స్పందించిన ఎంఇఓ స్పందిస్తూ స్కూల్ కు షోకాజ్ నోటీసులు అందజేశారు. షోకాజ్ నోటీసులను ఖండిస్తూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం ఎంఈఓ బట్టు రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు దాదాపు పది సంవత్సరాల నుంచి శాంభవి స్కూల్లోనే చదివిస్తున్నామని ఇప్పటివరకు మా పిల్లలకి ఎలాంటి ప్రమాదం జరగలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. వాస్తవానికి ప్రమాదం జరిగిన సిమెంట్ షాపు, స్కూలు బిల్డింగ్ కు చాలా దూరంగా వుందని అన్నారు. స్కూల్ బిల్డింగ్ కు షాపుకు మధ్యలో ప్రహరీ గోడ కలదు. కాబట్టి పాఠశాలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంభవి స్కూల్ చైర్మెన్ బోట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఎ షాహిద్, నరేందర్, డాక్టర్ షాహిద్, పద్మారావు, నవీన్, ఆర్బాజ్, ఇమ్రాన్, శ్రీకాంత్, ప్రదీప్, రాము, షేక్.యూసుఫ్, రవి, షకీర్, జగదీశ్వర్, గంగా కిషన్, ముజీబ్, ఏజాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల.. బోనాల సంబరాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**


బాల్కొండమండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల ఉత్సవాలు జరిపారు. ఉపాధ్యాయినీలు బోనాలు ఎత్తగా, విద్యార్థులు పాటలు నృత్యాలు, కోలాట నృత్యాలతో సందడి చేశారు. పోతరాజుల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# వాస్తవం చెప్పడమే మా వైఖరి..

## దాడులు చేయడం కాదు: మానాల మోహన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



వేల్పూర్ గ్రామంలో గురువారం జరిగిన సంఘటనకు ప్రశాంత్ రెడ్డి స్పందిస్తూ నాపై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేయడం జిల్లా ప్రజలు, బాల్కొండ నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని శుక్రవారం నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ మానాల మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎందుకంటే గతంలో ఎప్పుడు కూడా ఎదుటివాడిపై దాడులు చేసే ఆలోచన లేదని, గల్ఫ్ బాధితుల విషయంలో ప్రశాంత్ రెడ్డి మాటలు తప్పని వాటిని సాక్ష్యాలతో రుజువు చేస్తానని చెప్పడం జరిగింది కానీ, ప్రశాంత్ రెడ్డి దానిని తప్పుగా నేను దాడికి వస్తున్నట్టు చిత్రీకరించి మాట్లాడడం ఆయన నైతిక విలువలు తగ్గించుకోవడమేనని అన్నారు. ఇటీవల కేటీఆర్, రేవంత్ రెడ్డిని ప్రెస్ క్లబ్ కు చర్చకు రమ్మని సవాల్ చేసి అక్కడికి వెళ్లి కూర్చున్న కేటీఆర్ పై కాంగ్రెస్ నాయకులు గుండాల మాదిరి దాడి చేయలేదని, అందులో మీరు కూడా ఉన్నారని మీకు గుర్తు చేస్తున్నాను. గతంలో కేటీఆర్, హరీష్ రావు ఇప్పుడు ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అవమానించే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని తిప్పి కొట్టడమే నా ప్రయత్నం మాత్రమే మేము చేసింది. ప్రశాంత్ రెడ్డి అన్నట్టు రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం అనుకుంటే ఎందుకు టిఆర్ఎస్ గుండాలతో పత్రిక సమావేశాలు ఏర్పాటు చేసి విమర్శలు చేయించారు. అదేవిధంగా ఎందుకు మీ తమ్ముడిని ఒక రోజు ముందు మీ ఇంటిలో 30 మంది గంజాయి గుండాలతో దాడికి సిద్ధం కమ్మని ఉంచారు. ప్రజలకు చెప్పాల్సిన అవసరం మీ పైన ఉంది. నిన్న జరిగిన సంఘటనకు పూర్తి బాధ్యత ప్రశాంత్ రెడ్డిది. ఎందుకంటే టిఆర్ఎస్ గుండాలను దాడికి పాల్పడే విధంగా ఇంటిలో ఉంచిన వ్యక్తి, నిన్న మాట్లాడుతూ నాకు కొన్ని సూచనలు చేయడం జరిగిందని వాటిని స్వీకరిస్తున్నానని, కానీ ప్రశాంత్ రెడ్డి చెప్పిన 12 మందికి త్వరలోనే గల్ఫ్ బాధిత సహాయం అందుతుందని, ఎందుకంటే ఏదైనా సంఘటన జరిగినప్పుడు దానిపై విచారణ జరిగిన తర్వాతనే ఫలితం వస్తుందని, ఆ విషయం ప్రశాంత్ రెడ్డికి తెలవకపోవడం విడ్డూరమని గుర్తు చేశారు. మీరు చెప్పిన 12 మందితో పాటు ఇంకా ఎవరైనా గల్ఫ్ లో ఇబ్బందులు పడ్డ వారు ఉంటే వారికి సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నేను ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ఎప్పుడు కూడా ప్రజల కోసం ఆలోచించే వ్యక్తినని రాజకీయాలలో కొందరికి అవకాశాలు రావచ్చు కొందరికి రాకపోవచ్చు కానీ రాజకీయ అనుభవంలో నాకు ప్రశాంత్ రెడ్డి కంటే ఎక్కువ అనుభవం ఉంది. ప్రశాంత్ రెడ్డికి అవకాశం వచ్చి ప్రశాంత్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యాడని గుర్తుంచుకోవాలి. మీ తమ్ముడు ఇంకా అధికారం ఉంది అనుకోని చేస్తున్న అహంకారపు పనుల వల్ల మీ కార్యకర్తల జీవితాలు కూడా ఇబ్బందులు పడతాయని మీకు తెలియజేస్తున్నాను. అక్రమంగా కేసులు పెట్టడం దాడులు చేయించడం నీకు అలవాటు ప్రశాంత్ రెడ్డి, ఎందుకంటే గతంలో మానాల గ్రామంలో దసరా రోజు లంబాడాలు లంబాడేతర భేదం లేకుండా ఉంటున్న ప్రజల మధ్య లంబాడా పిల్లగాడితో అట్రాసిటీ కేసు పెట్టించిన చరిత్ర నీది. అదేవిధంగా పాలెం గ్రామంలో ప్రవీణ్ అనే రైతును పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి మీ టిఆర్ఎస్ గుండాలు చితిక బాదిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నాను. అదేవిధంగా బాల్కొండ గ్రామంలో మైనారిటీలు రోడ్డు కావాలని వస్తే వారిపైకి కారు ఎక్కించే ప్రయత్నం చేసింది నీవు కాదా. ఎంతో మందిని నీవు అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో బెదిరించి గుండాగిరి చేసింది ప్రశాంత్ రెడ్డి కాదా అని ప్రశ్నిస్తున్నాను. నిన్నటి రోజు నంగి దేవేందర్ రెడ్డి దాడికో మీపై దౌర్జన్యం చేయడానికి మీ ఇంటికి రాలేదు. ఒకవేళ అలా దాడికి వచ్చేవాడు అయితే ఒంటరిగా వచ్చేవాడు కాదు కేవలం అతను మీరు ఉన్నారు అనుకొని మీకు పేపర్లు ఇచ్చి వెళ్లడానికి వస్తే మీ తమ్ముడు అతని చంపేయండి అంటూ మీ టిఆర్ఎస్ గుండాలను రెచ్చగొట్టి, అతనిపై మరియు అతని డ్రైవర్ పై తీవ్రంగా దాడి చేశారు. సాయంత్రం వరకు లేని మీ ఇంట్లో చిందరవందర సాయంత్రం తర్వాత ఎలా వచ్చింది. అది కేవలం మీ టిఆర్ఎస్ గుండాలు నిన్న రోజు మొత్తం తాగి చేసిన చిందరవందర మాత్రమే. నేను ఏ రోజు కూడా దాడికి పాల్పడే వాడిని కాదు. మీరు ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే తీసుకుంటాను కానీ ప్రశాంతంగా ఉన్న బాల్కొండ నియోజకవర్గంలో అబద్ధపు మాటలు మాట్లాడుతూ, అబద్ధాలు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటే, టిఆర్ఎస్ గుండాలతో ఘర్షణ వాతావరణం సృష్టిస్తే ఉరుకునేది లేదని హెచ్చరిస్తున్నాను. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిన విధంగా మా రాజ్యాంగం అమలు చేస్తే అధికారులు ప్రతిపక్షాల స్వేచ్ఛను మేము హరిస్తే, నిన్నటి రోజు నేను గృహనిర్బంధం అయ్యేవాడిని కాదని, మీ తమ్ముడు సంసారానికి పనికి రాకుండా చేసేవాడినని, కానీ మేము గాంధీయ వాదులమని గాంధీ మార్గంలో నడిచే వాళ్ళం కావున గాంధీ విగ్రహం దగ్గరికి వచ్చి సమాధానం చెప్పాలని సవాల్ చేశాను. తప్ప దాడికి పాల్పడాలని ఆలోచన లేదని, మేము ఎవరిపై దాడికి వెళ్ళేవాళ్ళం కాదు. కానీ మాపై దాడికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నానని పేర్కొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు ఓటర్ ఐడిలు అందజేస్తూ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రాధిక జైస్వాల్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్లకు ఓటర్ ఐడిలు, ఆధార్ కార్డులు పంపిణీ చేశారు. ట్రాన్స్ జెండర్లకు మరియు సెక్స్ వర్కర్లకు ఆధార్ కార్డులు, ఓటర్ ఐడి లు మరియు రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్ఫోసెమ్ ప్రాజెక్టు డైరెక్టర్ మహేష్, అడ్వకేట్లు ఏ.వేణు, తిరుమల, వెంకటేశ్వర్లు, కొండ సత్యనారాయణ, కడగండ్ల తిరుపతి పాల్గొన్నారు.




# ఎంపీపీఎస్ గురుజాల పాఠశాలను తనిఖీ

## చేసిన మండల విద్యాధికారి నిజాముద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మండలంలోని గురుజాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ శుక్రవారం తనిఖీ చేశారు. పర్యవేక్షణలో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఎఫ్ఎల్ ఎన్ అమలులో విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచనలు చేశారు.అదేవిధంగా గణితంలో విద్యార్థులను ఎక్కాలు, కూడిక,తీసివేత, గుణకారం, బాగాహారం లెక్కలు బోర్డుపై వేసి విద్యార్థులతో చేయించారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిపిల్లలతో కలిసి భోజనం చేశారు.మధ్యాహ్న భోజనంకు సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది. ఇట్టి పర్యవేక్షణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ ఉపాధ్యాయులు ఉన్నారు.



# జూలై 20న కవి జయరాజ్‌కు దాశరథి సాహిత్య పురస్కారం



**సమయజ్యోతి న్యూస్, హైదరాబాద్, జూలై 18, 2025**

ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్‌కు ప్రతిష్టాత్మకమైన "మాభూమి డా. దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం" జూలై 20న అందజేయనున్నారు. ఇది విప్లవాత్మక కవి డా. దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా జరుగుతుంది.

ఈ పురస్కార ప్రదానోత్సవాన్ని మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక నిర్వహించనుండగా, ఇది హైదరాబాద్ ఎల్‌బి నగర్ సమీపంలోని వాసవి శ్రీ నిలయంలో జూలై 20న జరుగనుంది. గత మూడు సంవత్సరాలుగా దాశరథి జయంతిని ఘనంగా నిర్వహిస్తున్న ఈ వేదిక, ఈ సంవత్సరం శతజయంతి ఉత్సవాలను ముగింపు దశకు తీసుకెళుతోంది.

ఈ కార్యక్రమాన్ని ప్రకటించిన వేదిక సమన్వయకర్త గొౌరెపాటి నరసింహ ప్రసాద్, సభ్యులు యానాల నాగిరెడ్డి, జూపూడి ఉదయ శంకర్, ఇంజమూరి రఘునందన్, అలివేలు మంగ, చావ కేశవరావు, ఎన్.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ, ఈ పురస్కారాన్ని గతంలో ప్రఖ్యాత ప్రజాకవి గోరటి వెంకన్నకు అందించామని తెలిపారు. సన్మాన కార్యక్రమానికి ఆచార్య మాడభూషి శ్రీధర్ ముఖ్య అతిథిగా, తెలంగాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ పి.వి. శ్రీనివాస్ రావు గౌరవ అతిథిగా, హైదరాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తి కె. మురళీ మోహన్ ఆత్మీయ అతిథిగా హాజరవుతున్నారని వారు తెలిపారు. అలాగే దాశరథి కృష్ణమాచార్య తనయుడు దాశరథి లక్ష్మణ్, సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

### ముఖ్య అతిథిగా పాల్గొననున్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి - తహసిల్దార్ శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**



మక్తల్ మండలంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని కృష్ణ తహసిల్దార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, డైరీ డెవలప్మెంట్,మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీద పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. కాబట్టి కృష్ణ మండల నూతన రేషన్ కార్డు మంజూరు అయిన లబ్ధిదారులు పాల్గొనాలని కోరారు.

# ఆదివాసుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి.

### - ఎంపీ నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లాలోని సాత్నాల,జైనథ్,బేల మండలాల్లో ప్రధానమంత్రి జన్ మన్ నిధుల నుంచి మల్టీపర్పస్ సెక్టార్లకు శుక్రవారం ఎంపీ జీ నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూమి పూజ చేశారు.పివిటిజీలు కొలాం,ఆదివాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి జన్ మన్ పథకంపై అవగాహన కల్పించారు.పివిటిజీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నందుకు కొంత ఇబ్బందిగా మారిందన్నారు.ప్రధానమంత్రి సడక్ యోజన కింద పివిటిజి గ్రామాలకు 66 కోట్లతో రూపాయలతో 23 రోడ్లు మంజూరు కావడం జరిగిందన్నారు.ఆదివాసుల్లో వెనుకబడిన కొలాం,తోటి కులస్తుల సర్వ ముఖాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు,బిజెపి నాయకులు, సుభాష్,మహేష్,రాము, మహేందర్,అశోక్ విజయ్,సన్నీ,కరుణాకర్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి,ముకుందరావు,రమేష్,దేవన్న తదితరులు పాల్గొన్నారు.



# దేవాదులపై రాజకీయ రగడ

### నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని

### మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర

**జనగామ,జులై18(సమయజ్యోతి):**

దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకొచ్చారు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై గురువారం అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు.



# పుట్టిన రోజునే కొడుకును అరెస్ట్ చేశారు

### విపక్ష నేతలను టార్గెట్ చేస్తున్న మోడీ

### ఇడిని దుర్వినియోగం చేస్తున్నారు: భగేల్

**రాయ్‌పుర్,జులై18(సమయజ్యోతి):**


మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు తన కుమారుడిని అరెస్టు చేయడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్ తీవ్రంగా స్పందించారు. విపక్ష నేతలను భాజపా టార్గెట్ చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. భూపేశ్ తనయుడు చైతన్య బఘేల్‌ను దుర్గ్ జిల్లా భిలాయ్‌లోని నివాసంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామంపై భూపేశ్ బఘేల్ భిలాయ్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా నా ఇంటికి ఈడీని పంపారు. భూపేశ్ బఘేల్ ఇలాంటి వాటికి భయపడడు. మేం తలవంచం. సత్యం వైపు నిలబడి పోరాడతాం. ఓ వైపు ఈసీ సహకారంతో బిహార్‌లో ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. మరోవైపు, ఈడీ, ఐటీ-, సీబీఐ, డీఆర్ఐ వంటి సంస్థలను దుర్వినియోగపరుస్తూ విపక్ష నేతలను అణచివేస్తున్నారు. ఇప్పుడు దేశ ప్రజలు వీటిని బాగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.గతంలో ఈడీ అధికారులు నా ఇంట్లో సోదాలు చేసి రూ.33 లక్షలు గుర్తించారు. ఇప్పుడు మళ్లీ వచ్చారు. దీఈడీ అధికారుల దర్యాప్తునకు మేం పూర్తిగా సహకరిస్తాం. వారు నమ్మినా, నమ్మకపోయినా ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థలపై మాకు విశ్వాసం ఉంది. చైతన్య పుట్టిన రోజున అరెస్టు చేశారు. ప్రపంచంలో ఏ ప్రజాస్వామ్యంలోనైనా మోదీ, అమిత్ షా ఇచ్చినటువంటి బర్త్‌డే గిఫ్ట్ ఎవరూ ఇవ్వలేరు. నా పుట్టిన రోజున ఈ గౌరవ నేతలు నా సలహాదారుడు, ఇద్దరు ఓఎస్డీల ఇళ్లకు ఈడీని పంపారు. ఇప్పుడేమో నా తనయుడి పుట్టిన రోజున ఈడీ బృందం నా ఇంటిపై దాడులు చేస్తోంది. ఈ బహుమతులకు కృతజ్ఞతలు. వీటిని నా జీవితాంతం గుర్తుంచుకుంటాను అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఈడీ అధికారులు చైతన్యను రాయ్‌పుర్‌లోని ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు.

# నిమిష ప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

### -అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర-

### కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ,జూలై18(సమయజ్యోతి):**



యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పిం చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నా మని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరపున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటు-న్నట్లు- తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరపున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# సత్తా చాటుకునే నేతగా రేవంత్

## -హామీల అమలుతో సత్తా

## -పథకాలను గట్టెక్కించే యత్నం

**హైదరాబాద్,జూలై18(సమయజ్యోతి):**

ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించు కుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో.. స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్‌ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్‌ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్‌ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్‌ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్‌ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన



హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్‌ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.

# బిసి సిఎంను చేసే దమ్ముందా

## అలా చేస్తే..నేనూ రాజీనామా చేస్తా

## సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ సవాల్

**మెదక్,జులై 18(సమయజ్యోతి):**

బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని



పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## మల్నాడ్ కేసులో యజమానులకు

# చుక్కెదురు

## మూడు పబ్బసులపై ఈగిల్ టీమ్ కేసు

**హైదరాబాద్,జులై 18(సమయజ్యోతి):**

మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాటు- చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేరొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని పబ్ యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది..

## టిటిడి ఇవో పేరుతో నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్

**తిరుపతి,జులై18(సమయజ్యోతి):**

ఫేక్ ఫేస్ బుక్ కేటుగాళ్లు. ఇప్పుడు టీటీడీ ఈవో శ్యామలరావు పేరుతో ఫేక్ ఫేస్ బుక్ అకౌంట్ క్రియేట్ చేశారు. ఫేక్ అకౌంట్ నుండి మెసేజ్ లు పంపి డబ్బులు అడుగుతున్నారని... భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది. ఈవో శ్రీ జె. శ్యామలరావు పేరుతో ఫేస్‌బుక్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ ఖాతాను సృష్టించి, భక్తులకు సందేశాలు పంపుతూ డబ్బులు కావాలని కోరుతున్నారని టీటీడీ దృష్టికి వచ్చిందని... ఇది పూర్తిగా మోసగాళ్ల నకిలీ చర్యగా గుర్తించడం జరిగిందని పేర్కొంది. భక్తులు ఇటువంటి నకిలీ అకౌంట్లకు దూరంగా ఉండాలని టీటీడీ కోరింది. ఎవరికైనా ఇలాంటి సందేహాస్పద సందేశాలు వస్తే వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి చెందిన సెల్ నెం: 9866898630. లేదా టీటీడీ టోల్ ఫ్రీ నెం: 18004254141 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరింది.భక్తులు కేవలం అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేసింది.

# ఉప్పాడ తీరప్రాంత కోతకు పరిష్కారం

## కేంద్రం సానుకూలంగా ఉందని పవన్ ఆశాభావం

**కాకినాడ,జులై 18(సమయజ్యోతి):**

కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ పరిశీలిస్తోందన్నారు. కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా. ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారుల ఇళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయని పవన్ పేర్కొన్నారు.

## పిడుగుపాటుకు కొడుకు మృతి

### ఎగిరి అవతల పడ్డ తండ్రి

**జయశంకర్ భూపాలపల్లి,జులై 18(సమయజ్యోతి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో పిడుగుపడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారం గ్రామంలో మొగిలయ్య, సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నాగరాజు డిప్లొమా పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి పొలం పనులకు సహాయం చేసేవాడు. బోరు మోటర్‌ను వెలికి తీసేందుకు తండ్రితో కలిసి నాగరాజు మానేరు నదిలోకి వెళ్లాడు. బోరులోని మోటార్‌ను బయటకు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంది. భారీ శబ్దంతో నాగరాజుపై పిడుగు పడడంతో అతడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. తండ్రి మొగిలయ్య ఎగిరి రెండు మీటర్ల దూరంలో పడ్డాడు. ఈ ప్రమాదంలో మొగిలయ్య కాలుకు గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

### పాల్గొని పూజలుచేసిన కమిషనర్ తదితరులు

**హైదరాబాద్,జులై18(సమయజ్యోతి):**

మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## ఔటర్‌పై లారీని ఢీకొన్న కారు

### ప్రమాదంలో

### ఐదురుగు దుర్మరణం

**హైదరాబాద్,జులై18(సమయజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కారులో చిక్కుకుపోయిన మృతదేహాలను బయటకు తీశారు. మృతులను మాలోత్ చందులాల్ (29), గుగులోత్ జనార్దన్ (50), కావలి బాలరాజు (40), జాడ కృష్ణ, దాసరి భాస్కరరావుగా గుర్తించారు.

# ఫామ్ హౌజ్‌లో శిశుపాలుడు

### దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో

### నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల

**హైదరాబాద్,జులై 18(సమయజ్యోతి):**

సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకుంటామని కలలుగన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి.. వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు.కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను దిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే వారిని రప్పించినట్లు- ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదని చామల పేర్కొన్నారు. ఈ మేరకు దుష్ప్రచారం చేయడాన్ని కేటీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్దాలు ఆడిన శిశు పాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉందు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడు తుండని , రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి



ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు. అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి ఆబద్దాలు చెప్పిండని కేటిఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు. మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు
కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా?దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

## ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం

## స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది

## బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,జులై 18(సమయజ్యోతి):**

హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా
వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్



రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన
## ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే
## తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**హైదరాబాద్,జూలై 18(సమయజ్యోతి):**

రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్ని అనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు. వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై చర్చించడం శుభ పరిణామమని అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు- లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టు-కుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టు-కుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు- అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టు-కోవాలని నారాయణ సూచనలు చేశారు.


# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం
# లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్,జులై 18(సమయజ్యోతి):**

నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్ని జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

## రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన
## రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా
## కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్



**హైదరాబాద్,జులై 18(సమయజ్యోతి):**

కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్,హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళు్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సె-టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీ-ఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సె-టైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ- ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డ పెట్టు-కోవాల్సిన అవసరం మాకేంటి? కేటీ-ఆర్ జోకులు వేస్తున్నాడు. రేవంత్‌కు కేసీఆర్‌కు క్రేజ్ ఉంది. కేటీ-ఆర్, హరీష్‌లకు క్రేజ్ ఉండడం ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీ-ఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటు-ంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మామూలు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీ-ఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు' అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లు-న్నారన్నారు. ఫస్ట్ -టైం మంత్రి కాబట్టి అవగాహన లేకుండా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడారని తెలిపారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రైవేటు బడికి టాటా.. ప్రభుత్వ బడికి బాట ..

**దోమ సమయజ్యోతి ప్రతినిధి జూలై 18**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ మండల పరిధిలో ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమం చక్కని ఫలితాలు ఇచ్చిందని ప్రవేశాల సంఖ్య 100 దాటిందని ఇందులో 30 ప్రవేశాలు ప్రైవేట్ పాఠశాల నుండి రావడం సంతోషంగా ఉందని కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. మా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న సౌకర్యాలు నాణ్యమైన విద్యా బోధన గురించి అవగాహన కల్పించారు .దీంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి కనబరుస్తున్నారు. చాలామంది పిల్లలు ప్రైవేట్ బడులను వీడి సర్కారు బడుల వైపు అడుగులు వేస్తున్నారు అందులో భాగంగానే మా పాఠశాలలో 100కు పైన అడ్మిషన్లు పూర్తీ అయినాయి వాటిలో 30కి పైగా వివిధ ప్రైవేట్ పాఠశాల ల విద్యార్థులే ఉండడం విశేషం. గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, మరియు మోడల్ స్కూల్లలో ఉన్న పోటీని తట్టుకొని 100 పైగా అడ్మిషన్లు కావడం సంతోషంగా ఉందని ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగుతుందని ఇంకా అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రైవేటు బడులకు తమ పిల్లల్ని పంపే మిగతా తల్లిదండ్రులు కూడా డబ్బులు వృధా చేసుకోకుండా మన ఊరి బడిన సందర్శించి మీ అనుమానాలు నివృత్తి చేసుకోవాలని ,మీ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చి ప్రతిదినము బడికి పంపిస్తే మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు వారి సర్వతో ముఖాభివృద్ధికి తమదే బాధ్యత అని మీ నమ్మకాన్ని వమ్ము చేయమని అంకితభావంతో పనిచేస్తామని ఉపాధ్యాయ బృందం మరియు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం ముగ్గురు సభ్యుల బృందమైన ఎంఈఓ వెంకట్ ఎంపీడీవో గ్యామా , డిప్యూటీ తాహసిల్దార్ నరసింహులు , మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను చూసి ప్రైవేటు బడుల నుండి వచ్చే విద్యార్థుల సంఖ్య పెరగడం చూసి పాఠశాల సిబ్బందిని అభినందించారు .





# ఆదిత్య పరాశ్రీ స్వామినీ దర్శించుకున్న బిజెపి నాయకులు

**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా ప్రతినిధి)జులై 18**

అంభాత్రాయ క్షేత్రన్ని దర్శించుకునీ అనంతరం ఆదిత్య పరాశ్రీ స్వామి ఆశీర్వాదం తీసుకున్న బీజేపీ నాయకులు. అంబాత్రయ క్షేత్రం అనేది తెలంగాణలోని ఉట్కూర్ మండలంలో, బిజ్వార్ గ్రామంలో ఉన్న ఒక హిందూ దేవాలయం. ఈ దేవాలయం త్రిశక్తి పీఠంగా కూడా పిలువబడుతుంది మరియు దీనిని ఆదిత్య పరాశ్రీ స్వామి నిర్వహిస్తున్నారు. అయన హైందవ ధర్మాన్ని విస్తరిస్తున్నారు. మరియు సామజిక సేవ కార్యక్రమలు నిర్వహిస్తున్నారు. బిజ్వార్ గ్రామం, ఉట్కూర్ మండలం, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణలో ఉంది. ఇది హిందూ దేవాలయం, త్రిశక్తి పీఠం.ఇక్కడ ప్రధాన విగ్రహం అమ్మవారి విగ్రహం. ఆదిత్య పరాశ్రీ స్వామి సత్య ప్రయాణం, ధర్మ మార్గం, మోక్ష గమ్యం అనే లక్ష్యంతో ఈ క్షేత్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడ కుంభమేళాలో పాల్గొనడం వల్ల మోక్షం లభిస్తుందని నమ్ముతారు. దేవాలయంలో వసంత నవరాత్రులు కూడా జరుపుతారు. దర్శించుకున్న వారిలో రఘురాం గౌడ్ ,వడ్ల శ్రీధర్ , గంట శ్రీను , శంకర్ , ప్రదీప్ , తిరుమలేష్ ,పాల్గొన్నారు.



# కమ్యూనిటీ ప్రోగ్రాంలో గంజాయి డ్రైవింగ్ లైసెన్స్ గురించి యువతకు సూచన ఇస్తున్న ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్

**వాజేడు ( సమయజ్యోతి ప్రతినిధి) జూలై 18**

పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చంద్రుపట్ల కృష్ణాపురం ధర్మవరం పేరూరు గ్రామాల యువత మత్తు పదార్థాలను వినియోగించ రాదు అని తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ త ధరించవలెను ట్రిపుల్ రైడ్ ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదు అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్ ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్సు వాహన లైసెన్స్ తప్పని సరిగా కలిగి ఉండవలెను అలాగే అమ్మాయిల జోలికి వెళ్ళరాదు పోక్సో ఆక్ట్ పైన అవగాహనా కలిగి ఉండాలని పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ యువతకు దిశ నిర్దేశం చేయడం జరిగింది ఈ క్రమంలో ములుగు గౌరవ ఎస్పీ ఏర్పాటు చేసినటు వంటి అభయ మిత్ర కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం చిన్న గొల్లగూడెం లో ఏర్పాటు చేసి యువత కి వాలీబాల్ కిట్ ఇవ్వడం జరిగింది ఇట్లు లిఎస్ ఐ పేరూరు పోలీస్ స్టేషన్



# శిల్పారామం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

మహిళా సంఘాల సభ్యులకు కోటి 67 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ
బ్యాంకు ద్వారా 7 కోట్ల 90 లక్షల రుణాలు పంపిణీ
సాధారణ మరణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులకు 13.87 లక్షల రూపాయల మాఫీ చేసిన ప్రభుత్వం
ప్రమాదవశాత్తు మరణించిన మరణించిన మహిళా సంఘాల సభ్యుల కుటుంబ సభ్యులకు పది లక్షల చొప్పున ఇద్దరికీ చెక్కుల పంపిణీ
మహిళా సంఘాల కు కేటాయించిన ఆర్టీసీ బస్సు ద్వారా ప్రతి నెలా వచ్చే 69 వేల రూపాయల చెక్కును అందజేత...




**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా ప్రతినిధి)జులై 18**

కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ఇందిరా మహిళా శక్తి సంబరాలలో , విజయోత్సవాలలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళలను నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చారని, ఒక అన్నగా అండగా నిలిచి మీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారన్నారు. సిలిండర్ రాయితీ ఇవ్వడంతో పాటు మహిళా శక్తి క్యాంటీన్లు , పెంట్రోల్ బంక్ లకు ఇప్పుడు ఆర్టీసీ బస్ లకు ఓనర్లను చేస్తున్నామన్నారు. మహిళలు ముందుకు వచ్చి బాధ్యత తీసుకుంటే విజయం సాధిస్తారు అనే నమ్మకం విశ్వాసం ఉందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల బాధ్యతను మహిళా సంఘాల సభ్యులకు గత సంవత్సరం అప్పగిస్తే అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, ఈ విద్యాసంవత్సరం లక్షా తొంభై వేలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారని , ఇది మహిళల విజయమన్నారు. ఈ ప్రభుత్వం మాట తప్పదని, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను ఇచ్చామని, వచ్చే సంవత్సరం 3500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. మీ విజయగాధలు చూసిన తర్వాత మహబూబ్ నగర్ మహిళా నగర్ అయిందన్నారు. 30 వేల మహిళా సంఘాలు ఉన్నాయని, మయూరి కో ఆపరేటివ్ సొసైటి ఏర్పాటు కోసం వెంటనే నివేదికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చేసిన కృషితో మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో లా మరియు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అయిందన్నారు. అందుకే మహబూబ్ నగర్ పట్టణం లో ఎడ్యుకేషన్ బాగుందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల నుంచి విద్యార్థులు చదువుకోవడానికి మహబూబ్ నగర్ కు వస్తున్నారని ఆయన చెప్పారు. బిసి విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు కోసం మహిళా సంఘాల సభ్యులకు ఎకరం భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ప్రతి వ్యాపారంలో మహిళల భాగస్వామ్యం ఉండాలని, తెలంగాణ రాష్ట్రానికి మహబూబ్ నగర్ మహిళా సంఘాల సభ్యులు ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు కోటి 67 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేశారు. బ్యాంకు లో ద్వారా 7 కోట్ల 90 లక్షల రూపాయల విలువైన రుణాలను అందజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు మహిళ సంఘ సభ్యుల కుటుంబ సభ్యులకు 10 లక్షల చొప్పున ఇరు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వివిధ మహిళా సమాఖ్య సంఘాలకు చెందిన విజయవంతమైన మహిళలు లహరి, అనిత, వరలక్ష్మి, హేమలత, ఇర్ఫానా బేగం లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిఆర్డీఏ పిడి నర్సింహులు , డిఆర్డీఓ అదనపు పిడి శారద, సెర్ప్ డైరెక్టర్ కాశీ విశ్వేశ్వరయ్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

## భారీ బైక్ ర్యాలీతో స్వాగతం మండల అధ్యక్షులు పంతులు హరీష్

**మెదక్ జిల్లా ప్రతినిధి / కొల్చారం ( సమయజ్యోతి )**

రానున్న స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన కమలం జెండా ఎగిరేస్తామని మండల పార్టీ అధ్యక్షులు హరీష్ దిమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నూతనంగా ఎన్నికైన తర్వాత మెదక్ పర్యటనకు తొలి సారి శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు విచ్చేసిన సందర్భంలో మండల కేంద్రం కొల్చారం నుండి ఏడుపాయల టీ జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. శాలువాతో రాష్ట్ర అధ్యక్షుడిని మండల అధ్యక్షుడు హరీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ మోస పూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన ప్రభుత్వం పై ప్రజలు విసిగి పోతున్నారని అన్నారు.పార్టీ పట్ల అహర్నిశలు కృషి చేసి దుర్గాభవాని ఆశీస్సులతో మండలంలో అత్యధిక స్థానాలు సాధిస్తామని తెలిపారు. అలాగే ఈ పర్యటనతో పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి వాతావరణం ఏర్పాటు చేయడానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి చంద్ర గౌడ్, జిల్లా నాయకులు రాజేంద్ర గౌడ్ , చింతల యాదగిరి , జిల్లా కౌన్సిల్ నెంబర్ శేఖర్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి గిరి, రవి, నాని మండల ఉపాధ్యక్షులు యోగొండ, వెంకట్, రవి గౌడ్, చంద్రశేఖర్, మండల కార్యదర్శి శివలాల్ రాష్ట్రానికి అధ్యక్షులు పూల్ సింగ్, దళిత మోర్చా అధ్యక్షులు క్రిష్ణ, మైనారిటీ మోర్చా ఖలీల్, బూత్ అధ్యక్షులు సత్య నారాయణ, అంజనాయక్, క్రిష్ణ, క్రిష్ణ గౌడ్, కృష్ణ ముదిరాజ్, గంగరాజు, పోచందర్, ఆంజనేయులు, కృష్ణ, గోవర్ధన్, లింగం,, అంజి, కృష్ణ, మహేష్, అనీల్,దుర్గాప్రసాద్ మండలం సీనియర్ నాయకులు ప్రకాష్, శివ,మహేష్,సంతోష్,మానైన్య, సంగమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# తూర్పుగోదావరి జిల్లా నుంచి పలువురు బిజెపిలో చేరిక

**సమయజ్యోతి జులై 18**

రాజమహేంద్రవరం వివిధ మండలాల నుంచి బిజెపి పార్టీ సిద్ధాంతాలు ఆకర్షితులై పటిష్టమైన మోడీ గారి నాయకత్వం నచ్చి సుమారు 100 మంది %ఎయిజూ% పార్టీలో చేరారు స్థానిక క్వారీ ఏరియా జిల్లా పార్టీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారి సమక్షంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పార్టీలో నూతనంగా చేరిన వారికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర, రాష్ట్ర నాయకులు అడబాల రామకృష్ణ ,రొంగల గోపి శ్రీనివాస్. ఎనుముల రంగబాబు గారు కురగంటి సతీష్ , పొన్నాల లక్ష్మి సంతోషి, పొట్లూరి రామ్మోహన్ రావు , వీర వీరాంజనేయులు, యానాపు యేసు, నరేష్ కుమార్ యాదవ్ కాశీ విశ్వనాథ్ , తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం

## - కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**సమయజ్యోతి, జూలై 18:**

పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన తొండంగి మండలంలో స్థానిక శాసనసభ్యురాలు యనమల దివ్యతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన కృష్ణాపురం గ్రామంలో నాబార్డ్ నిధులు 3 కోట్ల వ్యయంతో కృష్ణాపురం నుండి ఎల్లయ్యపేట వరకు నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు, అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులకు సబ్సిడీపై డ్రోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్లయ్య పేట గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 40 లక్షలు వ్యయంతో నిర్మించనున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమల్లో లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం, పింఛన్లు పెంపు,గ్యాస్ సిలిండర్లు,మత్స్యకార భరోసా తదితర పథకాలు అమలు చేయగా, త్వరలోనే ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తామన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులు, ఉపాధ హామీ పథకం నిధులతో పాటు ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# మెమో దొరికితే తెలుపగలరు

**దోమ సమయజ్యోతి ప్రతినిధి జులై 18**

దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన ఈడిగి అశోక్ గౌడ్ పని నిమిత్తం వయా దోమ మీదుగా పరిగికి బస్సులో వెళుతుండగా మార్గ మధ్యలో నా యొక్క కవర్ తో పాటుగా ఎస్ ఎస్ సీ మెమో పడి పోవడం జరిగింది.ఎవరికైనా పైన తెలిపిన మెమో దొరికినట్లయితే దయచేసి 7995512200 ఫోన్ నంను సంప్రదించగలరని మనవి.



# వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

## పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన

## ఇరు రాష్టాల్ర సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే

## తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్,జూలై18(సమయజ్యోతి):**

రాష్టాల్రు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్‌ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్నిఅనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు.

# శీర్షిక – ప్రేమంటే ప్రాణం

## కలియుగమా ఇది! నరయుగమా ఇది! ఇది నారాయణుడికి తెలుసు



మనిషి మర్మం కల్లా కపటము తెలియని ఆడపిల్ల లా జీవితాలతో చెలగాటం ప్రియుడి మోజు పై నవ మోసాలు మోసి కనిపించిన ప్రేమకు అడ్డు వస్తుందని తల్లిని చంపడం ఇది భావ్యమా! ఇది న్యాయమా క్షణం క్షణం అనుక్షణం పిల్లల క్షేమమే తల్లిదండ్రులకు ముఖ్యం ఉన్నత చదువుల కోసం రెక్కలు ముక్కలుగా చేసుకుని సంవత్సరాల తరబడి చదివిస్తే గుడిలో పెళ్లి వీధులలో నవ్వుల పాలు తల్లిదండ్రులకు ఇది తీరని బాధ వద్దు అంటే ఆత్మహత్య ప్రేమ పేరుతో పండంటి సంసారంలో నిప్పులు నేటి సమాజంలో ఇంటింటికి ఇదే సమస్య ప్రేమా ప్రేమా ప్రేమా ఎక్కడిది దోమ అమ్మానాన్నల కష్టాన్ని చూడండి కష్టపడి చదవండి తల్లిదండ్రుల కన్నీరు తురుచండి ప్రేమ పేరుతో విష సర్పాల వలె కాటు వేస్తుంటే ఏమైపోతుందో ఈ సమాజం ఎటు వైపు పోతుందో మనిషి మానవత్వం! ! మానవులే మృగాలుగా ప్రవర్తిస్తుంటే మానవత్వం మరిచిపోతుంటే వీధి కుక్కలకు భయపడి పోతుంటే జీవితాలు బలైపోతున్నాయి చూడు అమ్మ ఆప్యాయత అమ్మ ప్రేమ అమ్మ తినిపించిన గోరుముద్దలు కన్నతల్లి అని చూడకుండా నాన్న ప్రేమను కూడా మరిచి ప్రియురాలు మోజుతో కుటుంబాలలో చిచ్చు పెడుతున్న ప్రబుద్ధులు కొడుకులు రాయిలో దైవత్వం ఉందని తెలుసుకున్న ఈ మానవ జన్మకు మనిషి మానవత్వాన్ని గుర్తించలేకపోతున్నాడు నేడు సంస్కృతి సంప్రదాయాలు చాలా ముఖ్యం పరువు ప్రతిష్టలు కుటుంబానికి చాలా ప్రాముఖ్యత ప్రేమ

# తప్పులను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు

## అబద్ధాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి

**విశాఖపట్నం,జులై 18(సమయజ్యోతి):**

గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్ధాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు.తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు



పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రఫ్పా.. రఫ్పా నరికేస్తు.. పొడి చేస్తాం అంటు-న్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టు-బడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

# స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

## వాటి నిధులను వాటికే

## ఖర్చుచేస్తాం: ఆనం

**నెల్లూరు,జులై 18(సమయజ్యోతి):**

కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల నిధులను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్లో 28 వేల కోట్లు-రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు- కూడా గత ప్రభుత్వం వినియోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం

## చట్టాలకు మరింత పదును- వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు

## డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు

**అమరావతి,జులై 18(సమయజ్యోతి):**

సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు- ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ- సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -క్రై-మ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు- తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు



మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు- ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై మరియు సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవివ్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు. ఇందుకు సంబందించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ- త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదిదించనున్నట్లు- ఆయన తెలిపారు. డిజిటల్ అరెస్టు చేసినట్లు- మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటు-న్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు- వంటి మోసాలకు సంబందించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసిన-ట్ల÷టెతే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సి.ఐ.డి. శాఖ కాల్ సెంటర్ ను నిర్వహించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని, ఏడాది కాలంలో ఈ సైబర్ -క్రై-మ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ- యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్జాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరిగాయని, ఈ ఎ÷-లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ -క్రై-మ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుచున్నదన్నారు. తక్కువ వడ్డీ ఋణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్ను వీడియోలు, లింకులు పంపించడం మరియు బ్యాంక్ ఓటిపిలను అడగం ద్వారా సైబర్ మోసాలు జరుగుచున్నాయన్నారు. ఇటు- వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని, అయితే ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన ఆయన కోరారు. అంతకు ముందుకు శాసన సభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ- స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యుటీ- సెక్రటరీ కె.రాజకుమార్, కమిటీ- సభ్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల వ్యవహారం

## రూల్ ఆఫ్రిజర్వేషన్లపై

## మంత్రుల కమిటీ సమావేశం

**అమరావతి,జులై 18(సమయజ్యోతి):**

ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. శుక్రవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు సమావేశమై చర్చించారు. ఈ సంధర్బంగా ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుధీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ- నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది.



# టిడిపి ఎంపిలతో చంద్రబాబు సమీక్ష

## పార్లమెంట్లో సమావేశాలపై

## దిశానిర్దేశం

**అమరావతి,జులై 18(సమయజ్యోతి):**

రాష్ట్రానికి రావాల్సిన నిధులపై పార్లమెంటులో పోరాటం చేయాలని, అలాగే రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాని ఎంపిలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశర చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.




# మద్యం కుంభకోణంలో తుదిదశకు సిట్ విచారణ

## ఆధారాలతో అడ్డంగా దొరికిన గత పాలకులు

## దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది

## టిడిపిపి సమావేశంలో చంద్రబాబు

**అమరావతి,జులై18(సమయజ్యోతి):**

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో సిట్ విచారణ తుది దశకు చేరిందని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని ఆధారాలతో గత పాలకులు అడ్డంగా దొరికారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారు. దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలనే ఇప్పటివరకు మాట్లాడలేదు. జగన్.. తాను చేసిన తప్పుల్ని కూడా మనమీదకు నెట్టేసే రకం. కేంద్రంలో తెదేపా కీలకపాత్ర పోషిస్తున్నందున ఎంపీల తీరు ఇంకా మెరుగుపడాలి. రాష్ట్ర అంశాలే ప్రధాన అజెండాగా ఎంపీలు ఇంకా బాగా మాట్లాడాలి. రాష్ట్ర ప్రగతిని దేశస్థాయిలో వివరించాల్సిన బాధ్యత ఎంపీలదేనని చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

# విభజన కన్నా వైసిపితోనే విధ్వంసం

## జగన్ ఐదేళ్ల పాలనపై మండిపడ్డ నిమ్మల

**విశాఖపట్నం,జులై18(సమయజ్యోతి):**

రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలన కాలంలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామనాయుడు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ పాలనగాడిలో పెడుతున్నామన్నారు. వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొస్తున్నామని తెలిపారు. 2047 నాటికి తెలుగు జాతిని నెంబర్ వన్గా ఉంచాలని శ్రమిస్తున్నామని వెల్లడించారు. ప్రతిపక్ష హోదా లేని వ్యక్తి జగన్ అడుగడుగునా రాక్షసతత్వంతో అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ 41.5 నుంచి 45.7 మీటర్ల ఎత్తుపైన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పోలవరానికి విధ్వంసం తీసుకువచ్చింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు.2027, డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని.. 2025, డిసెంబర్ నాటికి డయాఫ్రంవాల్ పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 45.72 మీటర్ల ఎత్తులో ఎలాంటి మార్పు లేదన్నారు. సెకండ్ ఫేజ్లో నిర్వాసితులకు పూర్తిగా క్లియర్ చేసి అప్పుడు దాన్ని 45.7 నీటిని నిల్వ చేస్తామని వెల్లడించారు. పోలవరం నిధులను కూడా మళ్లించిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ఈ ఏడాది లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పోలవరంలో, బనకచర్లలో వృధాగా పోయిన నీటిని, రాయలసీమకి పంపించాలన్నది తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. గోదావరిలో సుమారు మూడు వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలిసిపోతుందన్నారు. వరద సమయంలో మాత్రమే 200 టీ-ఎంసీలు తరలించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రాలు వేరు కావచ్చు పార్టీలు వేరు కావచ్చు కానీ తెలుగు ప్రజలందరూ ఒక్కటే అని.. ఆ నీటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని చెప్తున్నామన్నారు. జగన్ పొరుగు రాష్ట్రానికి మేలు చేకూర్చే విధంగా మాట్లాడిన మాటలు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఎగువ రాష్ట్రాల హక్కులు తీరిన తర్వాత వృధా జలాల సముద్రంలో కలిసిపోతున్నాయన్నారు. బనకచర్ల ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు- ప్రైవేట్ వ్యక్తులను కూడా భాగస్వామి చేస్తామని చెప్పారు. ఆ ప్రాజెక్టు ద్వారా కచ్చితంగా ఆదాయం సమకూరే మార్గాలని చూస్తామని తెలిపారు. హంద్రీనీవకు జగన్ ఒక తట్టమట్టి గానీ, ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం చేస్తామన్నారు మంత్రి.

# పంత్ మాంచెస్టర్ టెస్ట్ ఆడతాడా?

## ఫిట్‌నెస్ పై నెలకొన్న సందిగ్ధత



లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, భారత జట్టుకు మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వేలికి గాయం. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన బౌన్సర్ పంత్ వేలికి తగిలింది, దీని కారణంగా అతను మొత్తం మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు అతని ఫిట్‌నెస్ గురించి సందిగ్ధత నెలకొంది. టీమ్ ఇండియా సహాయక కోచ్, రయాన్ టెన్ డోషెట్ గురువారం నాడు పంత్ ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పంత్ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తాడని, అయితే అతని వికెట్ కీపింగ్ పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదని ఆయన స్పష్టం చేశారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, "రిషబ్ లార్డ్స్ టెస్ట్‌లో వేలికి గాయంతో రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు అతని వేలి గాయం కాస్త తగ్గింది. మునుపటి కంటే మెరుగ్గా ఉంది. అతను మాంచెస్టర్‌లో అందుబాటులో ఉంటాడని మేము ఆశిస్తున్నాము. బ్యాట్స్‌మెన్‌గా అతని ఆడటం దాదాపు ఖాయం, కానీ కీపింగ్ గురించి తుది నిర్ణయం త్వరలో తీసుకుంటాం." అని అన్నారు. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు, దీనివల్ల భారతదేశం ప్లేయింగ్ 11లో సమతుల్యత దెబ్బతింది. జట్టు నిర్వహణ ఇప్పుడు అలాంటి పరిస్థితులను మళ్లీ కోరుకోవడం లేదు. అందుకే పంత్ వికెట్ కీపింగ్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, "కీపింగ్ అతనే చేయాలని అనుకుంటున్నాం. మ్యాచ్ మధ్యలో జట్టు మళ్లీ కీపర్‌ను మార్చాలని మేము కోరుకోవడం లేదు. అందుకే మేము జాగ్రత్తగా ఉంటున్నాం." అని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, రిషబ్ పంత్ తన గాయంతో ఎటువంటి ప్రాక్టీస్ చేయలేదు. వేలికి విశ్రాంతి ఇవ్వడం మంచిదని భావించాడు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పూర్తిగా ఫిట్‌గా ఉండటమే దీని లక్ష్యం. అతను ఫిట్‌గా ఉంటే, మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతాడు. రెండు పాత్రలను(కీపింగ్, బ్యాటింగ్) పోషించవచ్చు. ప్రస్తుతం భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అటువంటి పరిస్థితిలో, పంత్ ఉండటం జట్టుకు నిర్ణయాత్మకంగా మారవచ్చు, అది బ్యాట్‌తో పరుగులు సాధించడం లేదా స్టంప్స్ వెనుక అద్భుతాలు చేయడం. మాంచెస్టర్ టెస్ట్ ప్లేయింగ్ 11లో పంత్ పేరు దాదాపు ఖాయమని భావిస్తున్నారు, కానీ అతను వికెట్ కీపింగ్ కూడా చేస్తాడా, లేదా జట్టు మరే ఇతర ప్రత్యామ్నాయంతో బరిలోకి దిగుతుందా? తుది ఫిట్‌నెస్ పరీక్ష తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటారు. భారత జట్టు ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. సాయి సుదర్శన్ బంతిని అర్ష్‌దీప్ వైపు ఆడాడు, ఆపడానికి ప్రయత్నిస్తుండగా అతని ఎడమ చేతికి గాయమైంది. టీమ్ ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ అర్ష్‌దీప్ గాయాన్ని ధృవీకరించాడు.డ్యాచ్ మాట్లాడుతూ, 'బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి అతని(అర్ష్‌దీప్) చేతికి తగిలింది. బంతిని ఆపడానికి ప్రయత్నిస్తుండగా అర్ష్‌దీప్ చేయికి గాయపడింది' అని అన్నారు. అసిస్టెంట్ కోచ్ ఇంకా మాట్లాడుతూ, 'గాయం ఎంత పెద్దతో చూడాలి. వైద్య బృందం అతన్ని డాక్టర్ వద్దకు తీసుకెళ్లింది, అతనికి కుట్లు అవసరమా లేదా అని చూద్దాం. రాబోయే కొన్ని రోజులు మన తదుపరి ప్రణాళికకు ముఖ్యమైనవి కానున్నాయి'. అన్నారు.

# సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు



**టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు కురిపించాడు. సిరాజ్.. టీమిండియా బౌలింగ్ సింహం అని కొనియాడాడు. అతని అంకిత భావం, పోరాట స్ఫూర్తి అద్భుతమన్నాడు. సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టమని తెలిపాడు. ఎన్ని ఓవర్లు వేసినా అలిసిపోడని, జట్టు కోసం అదనపు బాధ్యత తీసుకునేందుకు ఎప్పుడూ ముందుంటాడని చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 32 సగటుతో 13 వికెట్లు తీసాడు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో (6/70) ఆరు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ టెస్ట్‌లో బ్యాట్‌తోనూ జడేజాతో కలిసి టీమిండియా విజయం కోసం పోరాడాడు. కానీ దురదృష్టవశాత్తు ఆఖరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. నాలుగో టెస్ట్ బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది.ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ర్యాన్ టెన్ డస్కాటే.. సిరాజ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ**

తీసారి జరగబోతుందని అనిపిస్తుంది. అతను ఎప్పుడూ వర్క్‌లోడ్‌ను తగ్గించుకునేందుకు ప్రయత్నించడు. అయితే అతని పనిభారాన్ని జాగ్రత్తగా సమన్వయం చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. అతను అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి కావాల్సిన ఫిట్‌నెస్‌తో ఉన్నాడా? అనేది మేం నిర్ధారించుకోవాలి. కొన్నిసార్లు అతను ఆడటానికి సిద్ధంగా ఉన్నా.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు.మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌తో చివరి మ్యాచ్‌కు సంబంధించిన బౌలింగ్ కాంబినేషన్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ర్యాన్ టెన్ తెలిపాడు. 'మ్యాచ్ టైమ్ వరకు బౌలింగ్ కాంబినేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యంగా అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే విషయాన్ని పరిశీలుస్తున్నాం. అతను మా ప్రణాళికలో ఉన్నాడు. కానీ పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తరహాలోనే సిరాజ్ ఎప్పుడూ ఎక్స్‌ట్రా ఓవర్ వేసేందుకు సిద్ధంగా ఉంటాడు. ఇలాంటి అటిట్యూడ్‌తో ఉండే ఆటగాళ్లు చాలా అరుదు. కొన్నిసార్లు సిరాజ్ బాధ్యత తీసుకునే ప్రయత్నం చేసినా.. అడ్డుకోవాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌పై ఉంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు.2023 నుంచి టీమిండియా 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా ఇందులో సిరాజ్ 24 మ్యాచ్‌లు ఆడాడు. అతను ఇప్పటి వరకు 569.4 ఓవర్లు బౌలింగ్ చేశాడు. మరే భారత బౌలర్ కూడా ఇన్ని ఓవర్లు వేయలేదు. ఈ రెండేళ్ల సమయంలో ప్రపంచ క్రికెట్‌లో సిరాజ్ కంటే ముందు ప్యాట్ కమిన్స్(721.2 ఓవర్లు), మిచెల్ స్టార్క్(665.1) మాత్రమే ఎక్కువ బౌలింగ్ చేశారు. ఈ గణంకాలే సిరాజ్ ఫిట్‌నెస్‌కు అద్దం పడుతున్నాయి.

# చరిత్ర సృష్టించే దిశగా రిషబ్ పంత్


ఇంగ్లాండ్?తో నాలుగో టెస్టుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. జూలై 23న ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్?లో 2-1తో వెనకబడ్డ భారత్ నాలుగో మ్యాచ్?లో నెగ్గి సిరీస్?ను సమం చేయాలని భావిస్తోంది. ప్రస్తుత సిరీస్?లో టీమ్ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటికే రెండు సెంచరీలు సహా 425 పరుగులు చేశాడు. ఈ క్రమంలో నాలుగో టెస్టులో పంత్?ను పలు రికార్డులు ఊరిస్తున్నాయి. ప్రస్తుతం నాలుగో ఎడిషన్ వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్ టోర్నమెంట్ నడుస్తోంది. ఇందులో టీమ్ఇండియా సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ రికార్డును పంత్? బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. మొత్తం డబ్ల్యూటీసీ హిస్టరీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్?గా రోహిత్ శర్మ టాప్?లో కొనసాగుతున్నాడు. రోహిత్ 69 ఇన్నింగ్స్?లో 2716 పరుగులు చేశాడు.ఈ లిస్ట్?లో రిషభ్? 2677 (66 ఇన్నింగ్స్??) పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే పంత్ మరో 40 పరుగులు బాదితే డబ్ల్యూటీసీలో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా బ్యాటర్?గా టాప్?లోకి దూసుకెళ్తాడు. ప్రస్తుతం పంత్ ఉన్న ఫామ్?లో 40 పరుగులు బాదడం పెద్ద విషయమేమీ కాదు. నాలుగో టెస్టులోనే ఈ ఘతన సాధించే ఛాన్స్ ఉంది. మాంచెస్టర్ టెస్టులో పంత్ ముంగిట 61ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డ్ కొట్టే అవకాశం ఉంది. 1964లో భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో టీమ్ఇండియా బ్యాటర్ బుధ్ది కుందరాన్ 10 ఇన్నింగ్స్?లో 525 పరుగులు చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత కీపర్?గా కుందరాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.అలాగే టెస్టు సిరీస్?లో 500ం రన్స్ చేసిన ఏకైక భారత వికెట్ కీపర్?గానూ కుందరాన్ ఉన్నాడు. ఇక పంత్ ఈ సిరీస్?లో ఇప్పటికే 6 ఇన్నింగ్?ల్లో 7.80 యావరేజ్?తో 425 పరుగులు చేశాడు. మిగిలిన రెండు టెస్టుల్లో ఇంకో 101 రన్స్ నమోదు చేస్తే పంత్ 61ఏళ్ల రికార్డ్?ను బ్రేక్ చేసినట్లవుతుంది. టెస్టు సిరీస్?లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డ్ సృష్టిస్తాడు.అంతేకాకుండా ఓ టెస్టు సిరీస్?లో వికెట్ కీపర్ బ్యాటర్ బాదిన అత్యధిక పరుగులు 606. సౌతాఫ్రికా- ఆస్ట్రేలియా 1966-67 టెస్టు సిరీస్?లో సఫారీ వికెట్ కీపర్? డెనిస్ లిండ్సే 5 మ్యాచ్?ల్లో 606 రన్స్ చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగు బాదిన బ్యాటర్?గా వరల్డ్ రికార్డ్ డెనిస్ పేరిటే ఉంది. ఈ సిరీస్?లో పంత్ మరో 182 రన్స్ చేస్తే, ఈ ప్రపంచ రికార్డ్ సైతం తన పేరిట లిఖించుకోగలడు.కాగా, ఓ టెస్టు ఫార్మాట్ చరిత్రలో ముగ్గురంటే ముగ్గురు వికెట్ కీపర్లు ఓ సిరీస్?లో 500ం రన్స్ పరుగులు సాధించారు. డెనిస్ లిండ్సే (సౌతాఫ్రికా), ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే), కుందరాన్ (భారత్) మాత్రమే ఈ ఘనత సాధించారు. ప్రస్తుత సిరీస్?లో ఇరుజట్ల వికెట్ కీపర్లు పంత్ (425 రన్స్), జెమీ స్మిత్ (415 పరుగులు)కు అరుదైన ఘతన సాధించే అవకాశం ఉంది.



# నితీశ్ కుమార్ రెడ్డికి కెప్టెన్‌గా ప్రమోషన్

ఇంగ్లాండ్ పర్యటనలో టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ నితీశ్? కుమార్ రెడ్డి ఆకట్టుకుంటున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బ్యాటింగ్‌లో నితీశ్? రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఇన్నింగ్స్? రాకపోయినా, బౌలింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు వికెట్ పడగొట్టి బ్రేక్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టులోనూ నితీశ్ జట్టులో ఉండడం ఖాయంగా కనిపిస్తుంది.ఇదిలా ఉండగా, నితీశ్?కు మరో అద్భుతమైన అవకాశం వచ్చింది. అతడు తాజాగా కెప్టెన్?గా ఎంపికయ్యాడు. ఇక నితీశ్ కూడా కెప్టెన్?గా జట్టును ముందుకు నడిపించనున్నాడు. మరి నితీశ్ కెప్టెన్?గా ఎలా ఎంపికయ్యాడు. రీసెంట్?గా అతడిని భీమవరం బుల్స్ జట్టు కొనుగోలు చేసింది. అంతేకాకుండా తననే జట్టుకు సారిథిగా నియమించింది. ఇకపై ఆంధ్ర ప్రీమియర్ లీగ్?లో భీమవరం కెప్టెన్?గా? నితీశ్ రెడ్డి మనకు కనిపించనున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడు ఓ అరుదైన ఘనత సాధించాడు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న రెండో అతిపిన్న వయస్కుడిగా నిలవనున్నాడు. ప్రస్తుతం నితీశ్ వయసు 22 సంవత్సరాలు. నితీశ్ కంటే ముందు షేక్ రషీద్ ఈ లీగ్‌లో అతి పిన్న వయస్కుడైన కెప్టెన్?గా కొనసాగుతున్నాడు. అతడు 19 సంవత్సరాల వయసులో ఆంధ్ర లీగ్?లో కెప్టెన్ అయ్యాడు.అయితే ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కాకినాడ కింగ్స్, తుంగభద్ర వారియర్స్, వైజాగ్ లయన్స్, విజయవాడ సన్‌షైనర్స్ ఉన్నాయి.ఈ టోర్నమెంట్ ఆగస్టు 8, 2025న ప్రారంభమవుతుంది. ఈ మొత్తం టోర్నమెంట్ దాదాపు 2 వారాల పాటు కొనసాగుతుంది. ఆగస్టు 24న జరగనున్న ఫైనల్?తో 2025న ఎడిషన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ముగుస్తుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ విశాఖపట్నంలోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతాయి. ఇది 2022లో ప్రారంభమైంది. ఇప్పటివరకు మూడు విజయవంతమైన ఎడిషన్‌లను పూర్తి చేసింది. ఈ మూడు ఎడిషన్‌లలో, కోస్టల్ రైడర్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్ టైటిల్‌ను గెలుచుకున్నాయి.

# ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై?



ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది. అయితే చాలా మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను ప్రభావితం చేసింది. క్యాష్ డీల్ ద్వారా వెంకటేష్ అయ్యర్ తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నం చేయవచ్చని కూడా ప్రచారం జరుగుతోంది. ట్రేడింగ్ ద్వారా సంజూ శాంసన్ తీసుకోవాలని సీఎస్‌కే ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. రిషభ్ పంత్ కోసం ఢిల్లీ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కథనాలపై సంబంధిత ఫ్రాంచైజీలు ఇప్పటి వరకు ఎలాంటి కామెంట్ చేయలేదు.ఆటగాళ్లను ఒక జట్టు నుంచి మరో జట్టుకు పరస్పర అంగీకారంతో మార్చుకోవడాన్ని ట్రేడింగ్ అంటారు. ఐపీఎల్‌లో ట్రేడింగ్ రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ.. ఐపీఎల్ సీజన్ ముగిసిన ఏడు రోజుల తర్వాత ట్రేడింగ్ విండో ఓపెన్ అవుతుంది. తదుపరి సీజన్ కోసం వేలం నిర్వహించే వారం రోజుల ముందుకు వరకు ఇది కొనసాగుతోంది. ఈ సమయంలో ఫ్రాంచైజీలు.. ఆటగాళ్ల కోసం సంప్రదింపులు జరుపుకోవచ్చు. రెండో దశ.. ఐపీఎల్ వేలం ముగిసిన మరుసటి రోజు ఓపెన్ అవుతుంది. తదుపరి ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి 30 రోజుల ముందు వరకు కొనసాగుతోంది.ఆల్-క్యాష్ డీల్స్ : ఒక జట్టు కావాల్సిన ఆటగాడి కోసం అతని పాత జట్టుకు డబ్బు చెల్లిస్తుంది. గతంలో హార్దిక్ పాండ్యా(గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబైకి), కామెరూన్ గ్రీన్(ముంబై ఇండియన్స్ నుంచి ఆర్‌సీబీ) వంటి ఆటగాళ్ల ట్రేడ్‌లు ఈ విధంగానే జరిగాయి. ప్లేయర్ స్వాప్స్: రెండు జట్లు ఆటగాళ్లను ఒకరికొకరు మార్చుకుంటాయి. దేవదత్ పడిక్కల్, ఆవేశ్ ఖాన్ ఇలానే ఒక జట్టు నుంచి మరొక జట్టుకు మారారు. ఆటగాడిని ట్రేడ్ చేసినప్పుడు సదరు ఆటగాడి ధరను టీమ్ సాలరీ పర్స్ నుంచి కట్ చేస్తారు. అదే సమయంలో విక్రయించే జట్టుకు ఆ మొత్తం జమవుతుంది. అవసరమైతే ఎక్కువ జీతం ఇవ్వడానికి కూడా ఫ్రాంచైజీలు సిద్ధపడుతాయి. అయితే ఇందుకు బీసీసీఐ అనుమతి అవసరం. విదేశీ ఆటగాళ్లను ట్రేడ్ చేయాలంటే వారి దేశ క్రికెట్ బోర్డుల అనుమతి అవసరం.

# బుమ్రా ఆడినప్పుడే భారత్ ఎక్కువ మ్యాచ్‌ల్లో ఓడిపోయింది!

## ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్



ఇంగ్లాండ్ పర్యటనలో మూడు మ్యాచ్?ల తర్వాత ఆతిథ్య జట్టు 2-1తో లీడ్?లో కొనసాగుతోంది. ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య జూలై 23న నాలగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?కు ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం వేదిక కానుంది. ఇందులో నెగ్గి సిరీస్?ను సమం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా జట్టు కూర్పుపై అందరి దృష్టి నెలకొంది.అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ కారణంగా ఈ సిరీస్?లో మూడు మ్యాచ్?లే ఆడుతాడని మేనేజ్?మెంట్ ఇప్పటికే చెప్పింది. చెప్పినట్లే తొలి మ్యాచ్?లో ఆడిన బుమ్రా, రెండో టెస్టులో బెంచ్?కు పరిమితమయ్యాడు. ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మళ్లీ బరిలోకి దిగాడు. ఇక మిగిలిన రెండు మ్యాచ్?ల్లో బుమ్రా ఏదైనా ఒకే మ్యాచ్?లో ఆడే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం వెనుకంజలో ఉన్న టీమ్ఇండియా సిరీస్ నెగ్గాలంటే తదుపరి రెండు టెస్టుల్లోనూ విజయం సాధించాల్సిందే. ఈ లెక్కన బుమ్రా తదుపరి రెండింట్లో ఏ టెస్టులో ఆడాతాడని ఆసక్తి నెలకొంది.అయితే ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా విషయంలో టీమ్ఇండియా తమ ప్లాన్ మార్చుకోవాలని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. ఈ సిరీస్?లో బుమ్రా మూడు మ్యాచ్?లే ఆడతాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశాడు. అయితే ఈ సిరీస్?లో ఇప్పటివరకు బుమ్రా ఆడిన రెండు మ్యాచ్?ల్లోనూ భారత్ ఓడిందని, ఎడ్జ్?బాస్టన్?లో విజయం సాధించిన? టెస్టులో అతడు ఆడలేదని పేర్కొన్నాడు."బుమ్రా ఐదింట్లో మూడు టెస్టులే ఆడతాడని గంభీర్ చెప్పాడు. అంటే వాళ్లకు అతడి విషయంలో ఓ ఛాయిస్ ఉంది. బుమ్రా ఇప్పటికే రెండు మ్యాచ్?లు ఆడాడు. ఇంకా ఈ సిరీస్?లో రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. గంభీర్ చెప్పినట్లు బుమ్రా నాలుగో మ్యాచ్?లో ఆడి, ఒకవేళ ఇందులో టీమ్ఇండియా నెగ్గితే సిరీస్ 2-2తో సమం అవుతుంది. అప్పుడు బుమ్రాను ఐదో టెస్టులోనూ ఆడించాలనుకుంటారు""కానీ భారత్ ఓడిపోతే సిరీస్ 3-1గా మారుతుంది. అప్పుడు ఆఖరి మ్యాచ్?లో బుమ్రా ఆడడు. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే? బుమ్రా ఆడనప్పటి కంటే అతడు ఆడినప్పుడే టీమ్ఇండియా ఎక్కుగా ఓడిపోతుంది. అయినా అతడు ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్. కానీ, అతడి బౌలింగ్ యాక్షన్ ఇబ్బందిగా ఉంటుంది" అని లాయిడ్ అన్నాడు.కాగా, ఈ సిరీస్?లో బుమ్రా రెండు మ్యాచ్?ల్లో 12 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. అయిచతే దరదృష్టవశాత్తు టీమ్ఇండియా ఈ టెస్టుల్లోనూ ఓటమిపాలైంది. దీంతో బుమ్రా తదుపరి రెండింట్లో ఏ మ్యాచ్?లో ఆడతాడని ఆసక్తి నెలకొంది.ఇక 2018లో బుమ్రా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటిదాకా 47 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు.

# 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్

తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష -టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.




# సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.





# సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

## సత్యలోకం నుంచే విశ్వంభర మొదలు

## స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు వశిష్ట



చిరంజీవి కథా నాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?' అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు- సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

# గ్రామీణ నేపథ్యంతో వచ్చిన... కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ

అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు. రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది. వ్యంగ్యం, సామాజిక వ్యాఖ్యానం ఇందులో




కీలకం. గ్రామీణ నేపథ్యం, అక్కడ అమాయకత్వం నింపుకొన్న పాత్రలు, అవి పండించే స్వచ్ఛమైన హాస్యం, డ్రామా చాలావరకూ సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. దేవుడంటే నిజమో, అబద్ధమో కాదు... నమ్మకం అని చెప్పిన తీరు, సృష్టించడమే కాదు, నాశనం చేయడం కూడా కష్టమే అని అని చెప్పిన వైనం ఆలోచింపజేస్తుంది. చాలావరకూ నిజాయతీగా చేసిన ఓ మంచి ప్రయత్నం అనిపిస్తుందీ సినిమా. అయితే చెప్పాలనుకున్న విషయాన్ని గాఢంగా, లోతుగా చెప్పడంలోనే తడబాటు కనిపించింది. అటు హాస్యానికి, ఇటు- సామాజికాంశాలకు సమన్యాయం చేయలేకపోయింది. ప్రథమార్ధం అంతా ఊరినీ, అందులోని పాత్రల్ని పరిచయం చేస్తూ సరదాసరదాగా సాగుతుంది. గడ్డివాము దగ్గర వ్యవహారం, విరామానికి ముందు సన్నివేశాలతో కథలో చోటు-చేసుకునే మలుపులు సినిమాని ఆసక్తికరంగా మార్చేస్తాయి. ద్వితీయార్ధంలో తాత్వికత ఎక్కువగా కనిపిస్తుంది. హాస్యం పాళ్లు తగ్గడం, కథ ఓ థ్రిల్లర్‌గా మలుపు తిరగడం, అవి వాస్తవికతకి దగ్గరగా లేకపోవడంతో సినిమా గాడి తప్పినట్టుగా అనిపిస్తుంది. అప్పన్నని దేవుడిగా మార్చే సన్నివేశాలు, నమ్మకాన్ని నాశనం చేయాలని కథానాయకుడు చేసే ప్రయత్నాలు, అవి బెడిసికొట్టే వైనం సినిమాటిక్‌గా అనిపిస్తాయి. ప్రేక్షకుడి కాలక్షేపానికి మాత్రం లోటులేదు.



# రామయణంలో సీతగా సాయిపల్లవి

## గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు- వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె-క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, -టె-క్నికల్ టీ-మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ-వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685